# బి.ఏ., బి.కాం., బి.యస్‌సి., తదితర ప్రోగ్రాములు

## అంశం: జనరల్ తెలుగు సెమిస్టర్-2

## కోర్సు-2 : ఆధునిక తెలుగు సాహిత్యం

**యూనిట్ల సంఖ్య:5** **పీరియడ్ల సంఖ్య:60**

---

✦ **అభ్యసన ఫలితాలు:-**

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. ఆంగ్లభాష ప్రభావం కారణంగా తెలుగులో వచ్చిన ఆధునిక సాహిత్యాన్ని, దాని విశిష్టతను గుర్తిస్తారు.
2. సమకాలీన ఆధునిక సాహిత్య ప్రక్రియలైన "వచన కవిత్వం, కథ, నవల, నాటకం, విమర్శ"లపై అవగాహన పొందుతారు.
3. భావకవిత, అభ్యుదయ కవితాలక్ష్యాలను గూర్చిన జ్ఞానాన్ని పొందుతారు.అస్తిత్వవాద ఉద్యమాలపుట్టుకను, ఆవశ్యకతను గుర్తిస్తారు.
4. కథాసాహిత్యం ద్వారా సామాజిక చైతన్యాన్ని పొందుతారు. సిద్ధాంతాల ద్వారా కాకుండా, వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడం ద్వారా సిద్ధాంతాన్ని సమీక్షించగలరు.
5. ఆధునిక తెలుగు కల్పనాసాహిత్యం ద్వారా సామాజిక, సాంస్కృతిక,రాజకీయ చైతన్యాన్ని పొందుతారు.

## పాఠ్య ప్రణాళిక

**యూనిట్–I : ఆధునిక కవిత్వం**

1. ఆధునిక కవిత్వం– పరిచయం
2. కొండవీడు – దువ్వూరి రామిరెడ్డి
   ('కవికోకిల' గ్రంథావళి–ఖండకావ్యాలు–నక్షత్రమాల సంపుటి నుండి)
3. మాతృసంగీతం – అనిసెట్టి సుబ్బారావు ('అగ్నివీణ' కవితాసంపుటి నుండి)
4. 'తాతకో నూలుపోగు' – బందారు ప్రసాదమూర్తి ('కలనేత' కవితాసంపుటి నుండి)

**యూనిట్–II : కథానిక**

5. తెలుగు కథానిక – పరిచయం
6. భయం (కథ) – కాళీపట్నం రామారావు
7. స్వేదం ఖరీదు....? – (కథ) – రెంటాల నాగేశ్వరరావు

**యూనిట్–III : నవల**

8. తెలుగు 'నవల' – పరిచయం
9. రథచక్రాలు (నవల) – మహీధర రామ్మోహన రావు (సంక్షిప్త ఇతివృత్తం మాత్రం)
10. రథచక్రాలు (సమీక్షా వ్యాసం) – డా॥ యల్లాప్రగడ మల్లికార్జునరావు

**యూనిట్–IV: నాటకం**

11. తెలుగు 'నాటకం' – పరిచయం
12. యక్షగానము (నాటిక) – ఎం.వి.ఎస్. హరనాథరావు.
13. "అపురూప కళారూపాల విధ్వంసదృశ్యం 'యక్షగానము' (సమీక్షా వ్యాసం)"
    –డా॥కందిమళ్ళసాంబశివరావు

**యూనిట్–V: విమర్శ**

14. తెలుగు సాహిత్య విమర్శ – పరిచయం
15. విమర్శ–స్వరూప స్వభావాలు; ఉత్తమ విమర్శకుడు–లక్షణాలు

**ఆధార గ్రంథాలు/వ్యాసాలు:**

1. ఆధునిక కవిత్వం-పరిచయం : చూ. 'దృక్పథాలు' పుట 1-22, ఆచార్య ఎస్వీ. సత్యనారాయణ
2. తెలుగు కథానిక-పరిచయం : చూ. మన నవలలు-మన కథానికలు, పుట 118-130, ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి
3. తెలుగు నవల-పరిచయం : చూ. నవలాశిల్పం, పుట 1-17, వల్లంపాటి వెంకటసుబ్బయ్య
4. తెలుగు నాటకం-పరిచయం : చూ. తెలుగు నాటకరంగం, పుట 17-25 ఆచార్య ఎస్.గంగప్ప
5. తెలుగుసాహిత్య విమర్శ-పరిచయం: చూ.తెలుగుసాహిత్య విమర్శ-నాడు,నేడు పుట 213-217 తెలుగువాణి, అయిదవ అఖిలభారత తెలుగు మహాసభల ప్రత్యేక సంచిక ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యం
6. నూరేళ్ళ తెలుగు నాటక రంగం - ఆచార్య మొదలి నాగభూషణశర్మ
7. నాటకశిల్పం - ఆచార్య మొదలి నాగభూషణశర్మ
8. సాంఘిక నవల-కథన శిల్పం - ఆచార్య సి.మృణాళిని.

**✦ సూచించబడిన సహపాఠ్య కార్యక్రమాలు:**

1. ఆధునిక కవిత్వానికి సంబంధించిన కొత్త కవితలను/అంశాలను ఇచ్చి, విద్యార్థులచేత వాటిమీద అసైన్‌మెంట్లు రాయించడం
2. పాఠ్యాంశాలకు సంబంధించిన విషయాలపై వ్యాసాలు రాయించడం (సెమినార్/అసైన్‌మెంట్)
3. తెలుగు సాహిత్యంలోని ప్రసిద్ధ కథలపై, కవితలపై సమీక్షలు రాయించడం.
4. ఆధునిక పద్యనిర్మాణ రచన చేయించడం.
5. విద్యార్థులను బృందాలుగా విభజించి, నాటకలపై/నవలలపై సమీక్షలు రాయించడం.
6. సాహిత్యవ్యాసాలు సేకరించడం, బృందచర్చ నిర్వహించడం, క్షేత్రపర్యటనలు.
7. ప్రసిద్ధుల విమర్శావ్యాసాలు చదివించి, వాటిని విద్యార్థుల సొంత మాటల్లో రాయించడం.
8. పాఠ్యాంశాలపై స్వీయ విమర్శావ్యాసాలు రాయించడం.

**✦ప్రశ్నాపత్ర నమూనా ✦**

**అ-విభాగము**

సంక్షిప్త సమాధాన ప్రశ్నలు - ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా ఒక ప్రశ్న ఇస్తూ, మొత్తం ఎనిమిది ( పశ్నలు ఇచ్చి, ఐదింటికి సమాధానం రాయమనాలి. 5×5=25 మా.

**ఆ-విభాగము**

వ్యాసరూప సమాధాన ప్రశ్నలు-ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా <u>రెండు</u> ప్రశ్నలు ఇచ్చి ఒక ప్రశ్నకు సమాధానం రాయమనాలి. మొత్తం ప్రశ్నలు 5. 5×10=50 మా.

## ✦ మాదిరి ప్రశ్నాపత్రం ✦

### అ–విభాగము

క్రింది వానిలో ఐదింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి.
ప్రతి సమాధానానికి 5 మార్కులు. 5×5=25 మా.

1. కొండవీడు
2. తెలుగు నవల
3. తెలుగు నాటకం
4. ఆధునిక కవిత్వం
5. కథానిక
6. విమర్శ
7. అనిసెట్టి సుబ్బారావు
8. కాళీపట్నం రామారావు

### ఆ–విభాగము

క్రింది వానిలో అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
ప్రతి సమాధానానికి 10 మార్కులు. 5×10=50 మా.

9. ఆధునిక కవిత్వ ఆవిర్భావ వికాసాలను వివరించండి.

(లేదా)

కొండవీడులో దువ్వూరి రామిరెడ్డి గారి సందేశాన్ని వివరించండి.

10. తెలుగు కథానికను పరిచయం చేయండి.

(లేదా)

భయం కథలోని రచయిత సందేశాన్ని రాయండి.

11. సాహిత్య ప్రక్రియగా నవల స్థానాన్ని విమర్శించండి.

(లేదా)

రథచక్రాలు నవలలోని ఇతివృత్తాన్ని విశ్లేషించండి.

12. తెలుగు నాటక పరిణామాన్ని గూర్చి రాయండి.

(లేదా)

యక్షగానం నాటికపై సమీక్షా వ్యాసం రాయండి.

13. తెలుగు సాహిత్య విమర్శను పరిచయం చేయండి

(లేదా)

విమర్శ స్వరూప స్వభావాలను వివరిస్తూ, ఉత్తమ విమర్శకుని లక్షణాలను రాయండి.